# ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయలేని కెసిఆర్ ప్రభుత్వం హటావో

వాయిస్ టుడే - జమ్మికుంట: జమ్మికుంట లో NSUI ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో వేలాది మంది విద్యార్థులతో భారీ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. NSUI తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ Adv. SY థామస్ మరియు NSUI కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5177 కోట్ల పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 5 సంవత్సరాల నుండి రావాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులకు మొండిచెయ్యి చూపుతు విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలని నిరసన కార్యక్రమము చేపట్టామని విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ రాకపోవడం వలన ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు మీరు డబ్బులు కడితేనే మీ సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి అనేక ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. విద్యా రంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, కనీస ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు కూడా దాని ఊసే తీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు మరియు మెగా DSC పెట్టి వెంటనే 25000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. గ్రూప్ - ఎ లో నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష




రూపాయల ఆర్థిక సహాయం చేయాలి . పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం కటౌట్లకు ఫ్లెక్సీలకు చేయనని అభివృద్ధికి అడ్వర్టైజ్మెంట్ చేసుకోవడానికి వాడుతున్న నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ డిమాండ్లను వెంటనే కేసీఆర్ గారు అత్యవసర మంత్రి సమావేశాలు ఏర్పాటు చేసి మా ఈ డిమాండ్లను తీర్చాలని మాట్లాడడం జరిగింది. లేని ఎడల ఈ నిరసన కార్యక్రమాలని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో NSUI తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ Adv. SY థామస్, NSUI కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. ఇమ్రాన్, జిల్లా కార్యదర్శులు పల్నాటి అభిలాష్, పర్వీస్ , అస్మత్ , అఖిల్, సమీర్ హుజుర్బాద్ నియోజకవర్గ నాయకులు హనుమంత్ ప్రసాద్ , అన్వేష్, అవినాష్, అరుణ్, అరవింద్, వంశీ, శివ గణేష్ ,హర్ష అజయ్ ,రాకేష్ ,పవన్ , సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్‌లో కే సి ఆర్ స్పోర్ట్స్ కిట్ & బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

హుజూరాబాద్ (వాయిస్ టుడే): హుజూరాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కే సి ఆర్ స్పోర్ట్స్ కిట్ లు మరియు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ & ఏం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జెడ్ పి చైర్ పర్సన్ విజయ , హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజక వర్గం లోని హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, కమలపుర్, వినవంక మండలాల ప్రభుత్వ అధికారులు, ప్రజా నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం...

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 4 ( వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రం లోని బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు సురేష్ గౌండ ఆధ్వర్యంలో బుధవారం బిచ్కుంద మండల కేంద్రం లోని ఎంపి డి ఓ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ చేపట్టి మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేష్ గౌండ మాట్లాడుతూ....మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చెయ్యాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చెయ్యాలని, కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలని వారిన్యాయమైన 8డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల లో పాఠశాల లు ప్రారంభం అయినప్పటి నుండి నేటి వరకు తమ స్వంత డబ్బులు తమ వద్ద లేకున్న అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టుతున్నారని ఐన ప్రభుత్వం విరిపై చలించి వారికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చెయ్యకపోవడం తో అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సరస్వతి, లక్ష్మి, శ్యామల, బిచ్కుంద మండల అధ్యక్షుడు కృష్ణ, వచల బాయి, గంగవ్వ, మద్నూర్, జుక్కల్, బిచ్కుంద మండలాల మధ్యాహ్న భోజన కార్మిక సంఘలు, ప్రజాతినిధులు పాల్గొన్నారు.

# పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యమేలుతున్నారు

**డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు..**

**పనులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటు.**

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో : నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల్ గుండంపల్లి గ్రామంలో ఉద్రిక్తతలో జరిగిన కేటీఆర్ పర్యటన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యమేలుతున్నారని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు విమర్శించారు. నిర్మల్ జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయనను పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసులను ఛేదించుకొని గుండంపల్లి గ్రామానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి చేరుకున్నారు. మంత్రి కేటీఆర్ వచ్చే సమయంలో హెలిప్యాడ్ వద్దకు వెళ్లేందుకు యత్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులతో వాగ్వాదం చోటు చేసుకుంది. బలవంతంగా అరెస్టు చేసి సారంగాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అరెస్ట్ చేయించి ప్రభుత్వ కార్యక్రమాలు



నిర్వహించుకోవడం సిగ్గు చేటని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరిపై ఉందని కానీ పోలీసులు నిర్బంధాలతో అరెస్టులు చేయించడం సరికాదని పేర్కొన్నారు. 27 ప్యాకేజీ పనులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రారంభోత్సవానికి హెలిప్యాడ్ లో వచ్చి ప్రజా ధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. బహిరంగ సభకు నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల నుండి ప్రజలను తరలించి సభ విజయవంతం అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మంత్రి కేటీఆర్ పర్యటన ముగిసిన తర్వాత కాంగ్రెస్ నాయకులను విడుదల చేసారు. అనంతరం ప్రభుత్వం, పోలీసుల తీరును ఖండిస్తూ సారంగపూర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపి పూలమాల వేసి నివాళులర్పించారు.



## నూతన ముదిరాజ్ మండల కమిటీ ఎంపిక

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లోని బ్రహ్మం గారి గుడిలో బుధవారం రోజు ముదిరాజ్ మండల కమిటీ ఎంపిక చేయడం జరిగింది. పిట్లం మండల ముదిరాజ్ సభ్యులు, 25 గ్రామాల ముదిరాజ్ సభ్యులు, అందరూ మీటింగ్ ఏర్పాటు చేసి మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో నుంతంగా ఎన్నుకోవబడిన్న వాలు అధ్యక్షులు బుగుడాల నవీన్ కుమార్ పిట్లం, ఉపాధ్యక్షులు మార్గం పండరి అల్లాపూర్, సహాయ కార్యదర్శి మద్దూరి అశోక్, కోశాధికారి గాండ్ల రాములు అన్నారం. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యొక్క సభ్యులు, పాల్గొన్నారు.




## జుక్కల్ మండలం కేంద్రాన్ని మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్ గా మార్చాలి అని రిలే నిరాహారదీక్ష..

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 4 ( వాయిస్ టుడే ప్రతినిధి ) : కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలం కేంద్రాన్ని మున్సిపాలిటీ గా , రెవెన్యూ డివిజన్ గా మార్చాలి అని జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు రెండవ రోజు రిలే నిరాహారదీక్ష ఈ కార్యక్రమానికి సంఘీభావంగా తెలిపిన వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి భోర్గి సంజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, హన్మంత్ పాటిల్, అనిల్ పాటిల్, మాసుద్, ఇమ్రాన్, ఆస్పత్వార్ రవి, జీవన్, మునిర్, బాధన్ సింగ్, బీఎస్పీ పార్టీ నాయకులు బాలాజీ , బి.జే.పీ మాజీ మండల అధ్యక్షులు ప్రశాంత్ పాటిల్ , యువకులు మిలంద్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాత లేదు అందరం కలిసి నడుద్దాం..

**అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత..**

**ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ గెలుపుకోసం కృషి చేశాను.**

**రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు మంచివి కావు..**

**మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**



కూసుమంచి , అక్టోబర్ 4 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశం , కేశవాపురం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేను కాంగ్రెస్ పార్టీలోకి వస్తాను అంటే జాతీయ నాయకులు ,రాష్ట్ర నాయకులు, జిల్లాలోని ముఖ్య నాయకులతో పాటు సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలు కూడా 99 శాతం మంది మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. అధికారం ముఖ్యం కాదు ప్రజల అభివృద్ధి కోసం ఇప్పటివరకు పనిచేశాను ఇక ముందు కూడా అభివృద్ధి కోసమే పనిచేస్తానని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పాలేరు చెరువును నింపుతానని అన్నారు. నా రాజకీయ జీవితం మొత్తం మీకు తెలిసిందే ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ గెలుపు కోసం పాటుపడ్డాను అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేదాకా పాత కొత్త కాంగ్రెస్ అనే తేడాలు లేకుండా కలిసి పని చెద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు దింగడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అలాగే మునీగేపల్లి , కేశవాపురం గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు .. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాల్లా దుర్గ ప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, సాధు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండీ హఫిజుద్దిన్, మట్టే గురవయ్య, జొన్నలగడ్డ రవి కుమార్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ ఎంపీపీ జుకూరి గోపాల్ రావు, బోల్లంపల్లి సుధాకర్ రెడ్డి, రామా శ్రీను ,కొరివి వెంకటరత్నం, పోటు లెనిన్, తాళ్లూరి సృజన కుమార్, మునిగెపల్లి సర్పంచ్ గుగ్గిళ్ళ మోహన్, యరబోలు సూర్యనారాయణ రెడ్డి , కొండ మహిపాల్, అర్వపల్లి జనార్దన్, పల్లెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

